టెట్ – తెలుగు పేపర్ 1

# మూడో ప్రకరణం – ప్రాక్టీస్ బిట్స్

**సిలబస్**

**1. క్రియలు**

ఎ) సమాపక క్రియలు   బి) అసమాపక క్రియలు

సి) అకర్మక క్రియలు   డి) సకర్మక క్రియలు

**2. వాక్యాలు – భేదాలు – రకాలు**

కర్తృర్థక – కర్మణ్యార్థక వాక్యాలు

ప్రత్యక్ష – పరోక్ష వాక్యాలు

వాక్య నిర్మాణం – వాక్య క్రమం – సంఘటనాక్రమం

**3. ఆధునిక భాష మార్పిడి, ప్రామాణిక లేఖన రూపాలు మాండలికాలు, అర్థవిపరిణామం.**

SAKSHI

## ప్రాక్టీస్ బిట్స్ – క్రియలు

**1. రాముడు రావణుని సహరించాడు – ఈ వాక్యంలో క్రియ**

ఎ) అకర్మక క్రియ   బి) సమాపక క్రియ   సి) సకర్మక క్రియ   డి) అసమాపక క్రియ

**2. రాముడు సంహరించాడు – ఈ వాక్యంలో క్రియ**

ఎ) స కర్మక క్రియ   బి) అ కర్మక క్రియ   సి) సమాపక క్రియ   డి) అసమాపక క్రియ

**3. 'రవు అన్నం తిన్నది' – ఈ వాక్యంలో క్రియ**

ఎ) సమాపక క్రియ   బి) అసమాపక క్రియ   సి) అకర్మక క్రియ   డి) సకర్మక క్రియ

**4. స్వాతి అన్నం తిని, ఆఫీసుకు వెళ్లి పనిచేసి ఇంటికి వచ్చింది – ఈ వాక్యంలో మొదటి మూడు క్రియలు**

ఎ) సమాపక క్రియలు   బి) అసమాపక క్రియలు

సి) అకర్మక క్రియలు   డి) స కర్మక క్రియలు

1. సి   2. బి   3. ఎ   4. బి

# వాక్యాలు – లక్షణాలు భేదాలు – రకాలు

## ప్రాక్టీస్ బిట్స్

1. అర్థాన్ని తెలియజేసే పదాల కూర్పును ఏమంటారు ?
   ఎ) వాక్య నిర్మాణం  బి) వాక్యం  సి) పదసముదాయం  డి) వాక్య సముదాయం
2. వాక్యం విన్న వెంటనే ప్రశ్నించే అవకాశం ఉండే వాక్య లక్షణం
   ఎ) యోగ్యత  బి) ఆసత్తి  సి) ఆకాంక్ష  డి) ఆసక్తి
3. పదాల అర్థాలు అన్వయించేటప్పుడు వైరుధ్యం లేకుండా ఉండే వాక్య లక్షణం
   ఎ) ఆకాంక్ష  బి) యోగ్యత  సి) ఆసత్తి  డి) ఆసక్తి
4. వాక్యంలో ఆవ్యవధానంగా ఉండే పదాల కూర్పును ఏమంటారు ?
   ఎ) ఆకాంక్ష  బి) యోగ్యత  సి) ఆసత్తి  డి) ఆసక్తి
5. వాక్యంలో భాగాలు
   ఎ) కర్త  బి) కర్మ  సి) క్రియ  డి) పైవన్నీ
6. రమ్య  కాలేజికి వెళ్లింది – ఈ వాక్యంలో ఉన్న వాక్యలక్షణం
   ఎ) ఆకాంక్ష  బి) యోగ్యత  సి) ఆసత్తి  డి) సమగ్రత
7. కట్టెలతో వంట చేస్తున్నారు – ఈ వాక్యంలో వాక్య లక్షణం
   ఎ) ఆకాంక్ష  బి) యోగ్యత  సి) ఆసత్తి  డి) సమగ్రత
8. 'రాముడు వేళకు బడికి వెళ్లాడు' – ఈ వాక్యంలో వాక్యలక్షణం
   ఎ) యోగ్యత  బి) ఆకాంక్ష  సి) సమగ్రత  డి) ఆసత్తి
9. సకర్మక్రియలో ఉండని అంశం.
   ఎ) కర్త  బి) కర్మ  సి) విశేషణం  డి) క్రియ
10. అ కర్మక క్రియలో ఉండని అంశం
   ఎ) కర్మ  బి) కర్త  సి) క్రియ  డి) విశేషణం
11. ఒక పనిని తప్పక చేయాలని చెప్పేవాక్యం
   ఎ) ప్రశ్నార్థక వాక్యం  బి) విధ్యార్థక వాక్యం  సి) సంశయార్థక వాక్యండి) నిషేధార్థక వాక్యం
12. ఒక పని చేయవద్దని చెప్పేవాక్యం
   ఎ) అనుమత్యర్థక వాక్యం  బి) ప్రశ్నార్థక వాక్యం
   సి) నిషేధార్థక వాక్యం  డి) నిశ్చయార్థక వాక్యం
13. ఏదైనా ఒక పని నిశ్చయంగా జరిగిందని చెప్పేవాక్యం
   ఎ) విధ్యర్థక వాక్యం  బి) నిశ్చయార్థక వాక్యం
   సి) అనుమత్యర్థక వాక్యం  డి) సంశయార్థక వాక్యం

14. ప్రశ్నను సూచించే పదం ఉన్న వాక్యం

ఎ) నిశ్చయార్థక వాక్యం    బి) అనుమత్యర్థక వాక్యం
సి) ప్రశ్నార్థక వాక్యం    డి) సంశయార్థక వాక్యం

15. ఏదైనా ఒక పనికి అనుమతించే వాక్యం

ఎ) సంశయార్థక వాక్యం    బి) అనుమత్యర్థక వాక్యం
సి) నిశ్చయార్థక వాక్యం    డి) ఆశ్చర్యార్థక వాక్యం

16. ఏదైనా ఒక పనికి అనుమతిని నిరాకరించే వాక్యం

ఎ) అనుమత్యర్థక వాక్యం    బి) ఆశ్చార్యార్థక వాక్యం
సి) నిషేధార్థక వాక్యం    డి) వ్యతిరేక అనుమత్యర్థ వాక్యం

17. ఏదైనా ఒక పని జరుగలేదని చెప్పేవాక్యం

ఎ) నిషేధార్థక    బి) వ్యతిరేకార్థక వాక్యం
సి) నిశ్చయార్థక వాక్యం    డి) సంశయాత్మక వాక్యం

18. వాక్యంలో ఒకకర్త, ఒకకర్మ, ఒకక్రియ ఉంటే ఆ వాక్యాన్ని ఏమంటారు ?

ఎ) సంయుక్త వాక్యం    బి) సంశ్లిష్ట వాక్యం    సి) సామాన్య వాక్యం    డి) అసాధారణ వాక్యం

19. ఒక వాక్యంలో మరికొన్ని వాక్యాలు ఇమిడి ఉంటే ఆ వాక్యాన్ని ?

ఎ) సామాన్య    బి) సంశ్లిష్ట    సి) సంయుక్త    డి) అ సామాన్య

20. సంశ్లిష్ట వాక్యంలో ప్రధాన వాక్యనికి మరోపేరు ?

ఎ) విశేషణ వాక్యం    బి) అనుబంధ వాక్యం    సి) విశేష్య వాక్యం    డి) సమాహక వాక్యం

21. రెండు లేదా అంతకన్నా ఎక్కువ వాక్యాలను ఒకే సముచ్ఛయంతో కలిపి రాస్తే అది ఏ వాక్యం ?

ఎ) సంశ్లిష్ట    బి) సంయుక్త    సి) సామాన్య    డి) సముచ్ఛయ

22. 'సూర్యోదయం కాగానే, పద్మాలు వికసిస్తాయి' – ఇది ఏ వాక్యం ?

ఎ) సామాన్య వాక్యం    బి) సంయుక్త వాక్యం    సి) సంశ్లిష్ట వాక్యం    డి) నిశ్చయార్థక వాక్యం

23. ఒకరు అన్న మాటలు యథాతథంగా చెపితే అది ఏ అనుకరణవాక్యం ?

ఎ) పరోక్ష వాక్యం    బి) ప్రత్యక్ష వాక్యం    సి) తటస్థ వాక్యం    డి) పైవన్నీ

24. ఒకరి మాటల సారాంశాన్ని తన మాటల్లో చెబితే అది ఏ అనుకరణ వాక్యం ?

ఎ) ప్రత్యక్ష    బి) తటస్థ    సి) పరోక్ష    డి) వ్యక్తిగత

25. అనుకరణ వాక్యాలు ఎన్ని విధాలు ?

ఎ) రెండు    బి) మూడు    సి) నాలుగు    డి) ఆరు

26. ఈ వాక్యాలను సంఘటనాక్రమంలో కూర్చండి?

1) ముత్యాల సరాలు మాత్రా గణ ప్రాధాన్యం కలవి.
2) గేయ సాహిత్యంలో మాత్రాగణ ప్రాధాన్యం ఉంటుంది.

3) ఒక మాత్రా కాలంలో ఉచ్ఛరించేది లఘువు.

4) రెండు మాత్రల కాలంలో ఉచ్ఛరించేది గురువు.

5 వీటిని మాత్రా గణాలంటారు

ఎ) 1,2,4,3,5 బి) 2,1,3,4,5 సి) 5,4,1,3,2 డి) 3,4,2,1,5

**జవాబులు**

1) బి 2) సి 3) బి 4) సి 5) డి 6) ఎ 7) బి 8) డి 9) సి 10) ఎ 11) బి 12) సి 13) బి 14) సి 15) బి 16) డి 17) బి 18) సి 19) బి 20) సి 21) బి 22) సి 23) బి 24) సి 25) బి 26) బి

# 3. ఆధునిక భాష మార్పిడి – ప్రాక్టీస్ బిట్స్

**1. గ్రాంథిక భాష అంటే ?**

ఎ) గ్రామ్య భాష బి) కావ్య భాష సి) తత్సమ భాష డి) తద్భవ భాష

**2. ఆధునిక భాష అంటే ?**

ఎ) మాండలిక భాష బి) కావ్య భాష

సి) ప్రామాణిక వ్యావహారక భాష డి) గ్రామ్య భాష

**3. 'విబుధ జనుల వల్ల విన్నంత కన్నంత' వాక్యాన్ని ఆధునిక భాషలో రాస్తే**

ఎ) విబుధ జనుల వల్ల వినినంత కనినంత బి) విబుధ జనుల ద్వారా విన్నంత కనినంత

సి) పండితుల నుండి విన్న, తెలిసికొన్న డి) పండిత జనుల వల్ల విన్నంత కన్నంత

**4. 'దేశభాషలందు తెలుగు లెస్స' – వాక్యాన్ని ఆధునిక భాషలో రాస్తే**

ఎ) దేశ భాషల్లో తెలుగుగొప్పది బి) దేశభాషల్లో తెలుగు లెస్స

సి) దేశభాషలందు తెలుగు గొప్పది డి) దేశభాషల్లో తెలుగు శ్రేష్ఠమైంది

**5. 'అట..జనికాంచె భూమిసురుండు' – వాక్యాన్ని వ్యావహారిక భాషలో రాస్తే**

ఎ) అటచని భూమి సురుండు కాంచె బి) అక్కడకి పోయి బ్రాహ్మణుడు చూశాడు

సి) అటకు వెళ్లి బ్రాహ్మణుడు కాంచెను డి) అక్కడకు పోయి బ్రాహ్మణుడు కాంచెను

**6. 'భూతహితంబు..గోరి యుచ్ఛరించు మాట కీశ్వరుండైన మెచ్చు గదా'! – ఈ వాక్యాన్ని వ్యావహారిక భాషలో రాస్తే**

ఎ) భూత హితమ్ము కోరి ఉచ్ఛరించే మాటకీశ్వరుడు మెచ్చుగదా!

బి) భూతహితాన్ని గొరి ఉచ్ఛరించు మాటకీశ్వరుడు మెచ్చునుగదా!

సి) భూతహితాన్ని కోరి పలికే మాటకి ఈశ్వరుడు మెచ్చుకుంటాడు గదా!

డి) భూత హితాన్ని కోరి పలికే మాట కీశ్వరుడు మెచ్చుతాడు కదా!

SAKSHI

**జవాబులు**

1) బి 2) సి 3) సి 4) ఎ 5) బి 6) సి

# 4. ప్రామాణిక లేఖన రూపాలు – ప్రాక్టీస్ బిట్స్

**1. మొట్ట మొదటి సారిగా లిపి భేదాలను గూర్చి చర్చించిన బౌద్ధ గ్రంథం ఏది ?**

ఎ) బుద్ధ చరిత్ర బి) లలిత విస్తరం సి) వినయ పిటకం డి) గణ సుత్తం

**2. భారతీయ లిపి దేని నుంచి పరిణమించిందని భాషా శాస్త్ర వేత్తల అభిప్రాయం ?**

ఎ) పారశీక లిపి బి) చాళుక్య లిపి సి) చిత్ర లిపి డి) దేవ నాగర లిపి

**3. నన్నయ భారతాన్ని ఏ లిపిలో రాశాడు ?**

ఎ) వేంగీ చాళుక్య లిపి బి) ప్రాచీన తెలుగు లిపి

సి) చిత్ర లిపి డి) హలగన్నడు లిపి

**4. దంత్యచ జలపై స్పష్టత కోసం ( ‸ ) గుర్తును ఉంచాలని సూచించిన పండితుడు**

ఎ) సి.పి.బ్రౌన్ బి) చిన్నయ సూరి సి) గిడుగు రామమూర్తి డి) ఎ.డి. కాంప్‌బెల్

**5. తెలుగు కన్నడ భాషల ఉమ్మడి లిపి ఏది ?**

ఎ) బ్రాహ్మీ లిపి బి) పల్లవ లిపి సి) వేంగీ చాళుక్య లిపి డి) కాకతీయ లిపి

**జవాబులు**

1) బి 2) సి 3) ఎ 4) బి 5) సి

# కుండలికాలు – ప్రాక్టీస్ బిట్స్

**1. మాండలిక భాషకు పర్యాయ పదం ఏది ?**

ఎ) ఉపభాష బి) ప్రాంతీయ భాష సి) ప్రాదేశిక భాష డి) పైవన్నీ

**2. వృత్తి పదకొశం ఆధారంగా తెలుగు భాషలో నాలుగు మాండలికాలను నిర్ధారించిన భాషా శాస్త్ర వేత్త ఎవరు ?**

ఎ) ఆచార్య జి.యన్.రెడ్డి బి) ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

సి) డా॥ బూదరాజు రాధాకృష్ణ డి) ఆచార్య చేకూరి రామారావు

**3. మాండలిక భేదాలను ప్రాంతీయ, సామాజిక, చారిత్రక జీవశాస్త్రాను సారంగా వర్గీకరించిన భాషా శాస్త్రవేత్త ఏవరు ?**

ఎ) ఆచార్య పర్వత నేని సుబ్బారావు బి) ఆచార్య చేకూరి రామారావు

సి) ఆచార్య వెలమల సిమ్మన్న డి) ఆచార్య హేతు విశ్వనాధ రెడ్డి

4. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులు మాట్లాడే భాష ఏది ?

ఎ) ప్రాంతీయ మాండలికం  బి) ప్రామాణిక మాండలికం

సి) అ ప్రామాణిక మాండలికం  డి) వైయక్తిక మాండలికం

5. సంఘంలో తక్కువ స్థాయి వారు మాట్లాడే మాండలిక భాష ఏది ?

ఎ) గ్రామ్య మాండలికం  బి) ప్రామాణిక మాండలికం

సి) కులమాండలికం  డి) అ ప్రామాణిక మాండలికం

6. ఒక వ్యక్తి భాష ఇతరుల భాష కన్నా భిన్నంగా ఉంటే దాన్ని ఏ మాండలికం అంటారు ?

ఎ) కుల మాండలికం  బి) వైయక్తిక మాండలికం

సి) అప్రామాణిక మాండలికం  డి) ప్రామాణిక మాండలికం

7. స్థల మాండలికాలు ఏర్పడటానికి కారణం ఏది ?

ఎ) రాజకీయ కారణం  బి) కులాల ప్రభావం

సి) భౌగోళిక కారణం  డి) అన్యభాషల ప్రభావం

8. రాయలసీమ మాండలికానికి ఉన్న మరో పేరు ?

ఎ) పూర్వ మండల మాండలికం  బి) దక్షిణ మండల మాండలికం

సి) ఉత్తర మండల మాండలికం  డి) మధ్య మండల మాండలికం

9. 'పోరి పదం' ఏ మాండలికానికి చెందింది ?

ఎ) తెలంగాణ మాండలికం  బి) రాయల సీమ మాండలికం

సి) కోస్తాంధ్ర  డి) కళింగాంధ్ర

10. 'మద్దేల' అనే అప్రామాణానికి పదానికి ప్రామాణిక పదం ఏది ?

ఎ) మద్దేనం  బి) మజ్యాన్నం  సి) మధ్యాన్నం  డి) మధ్యాహ్ణం

11. ఈ క్రింది జిల్లాల్లో తెలంగాణ మాండలికం మాట్లాడే జిల్లా ఏది ?

ఎ) గుంటూరు  బి) శ్రీ కాకుళం  సి) నెల్లూరు  డి) ఖమ్మం

12. రాయలసీమ మాండలికంలో 'కసవు' అనే పదాన్ని కొస్తాంధ్ర లో ఏమంటారు ?

ఎ) దుమ్ము  బి) గడ్డి  సి) ధూళి  డి) గింజలు

**జవాబులు**

1) డి 2) బి 3) సి 4) బి 5) డి 6) బి 7) సి 8) బి 9) ఎ 10) సి

11) డి 12) బి

# 6. అర్థ విపరిణామం – ప్రాక్టీస్‌బిట్స్

1. **ఒక పదం గతంలో కన్నా సంకుచిత పరిధిలో వాడుకలో ఉంటే దాన్ని ఏమంటారు?**
   ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) అర్థ గౌరవం  డి) అర్థా పకర్ష
2. **ప్రత్యక్షంగా అశ్లేలాలు, అ శుభాలు పలకకుండా పరోక్షంగా కొత్త పద బంధాలను ప్రయోగించడాన్ని ఏమంటారు ?**
   ఎ) న్యూ నీకరణ  బి) అర్థ సంకోచం  సి) సభ్యోక్తి  డి) అర్థ విస్తృతి
3. **'తైలం' పదం ప్రస్తుతం ఏ అర్థ విపరిణామంలో ఉంది ?**
   ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) అర్థా పకర్ష  డి) అర్థ గౌరవం
4. **'కోక' పదం ప్రస్తుతం ఏ అర్థ విపరిణామంలో ఉంది ?**
   ఎ) అర్థ విస్తృతి  బి) అర్థ సంకోచం  సి) అర్థ గౌరవం  డి) న్యూనీకరణ
5. **అర్థ న్యూనీకరణకు మరో పేరు**
   ఎ) అర్థ సంకోచం  బి) అర్థ గౌరవం  సి) అర్థా పకర్ష  డి) అర్థ విస్తృతి
6. **'అతడు ధర్మరాజు' వాక్యంలో ఏ అర్థ విపరిణామం ఉంది ?**
   ఎ) అర్థ గౌరవం  బి) ఆలంకారిక ప్రయోగం  సి) అర్థా పకర్ష  డి) అర్థ విస్తృతి
7. **అర్థ విస్తృతికి మరోపేరు ?**
   ఎ) అర్థ సంకోచం  బి) అర్థా పకర్ష  సి) అర్థ గౌరవం  డి) అర్థ వ్యాకోచం
8. **గతంలో నింద్యార్థంలో ఉండి ప్రస్తుతం అర్థ గౌరవం పొందిన పదం ?**
   ఎ) తైలం  బి) సన్యాసి  సి) సభికులు  డి) నెయ్యి
9. **'అతడు సన్యాసి' – ఏ అర్థ పరిణామానికి చెందింది ?**
   ఎ) అర్థా పకర్ష  బి) అర్థ గౌరవం  సి) ఆలంకారిక ప్రయోగం  డి) అర్థ వ్యాకోచం
10. **సభ్యోక్తి పదానికి మరోపేరు ?**
   ఎ) సరసోక్తి  బి) సౌమ్యోక్తి  సి) సహజోక్తి  డి) సభికోక్తి
11. **'రైలు బండి' పదం ప్రస్తుతం ఏ అర్థ పరిణామం చెందింది ?**
   ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) వస్తు పరిణామం  డి) అర్థ గౌరవం
12. **పండిట్ నెహ్రూ ప్రధాని పదవిలో ఉండగా పరమ పదించాడు – ఈ వాక్యం ఏ అర్థ విపరిణామానికి చెందింది ?**
   ఎ) అర్థ గౌరవం  బి) సభ్యోక్తి  సి) అర్థా పకర్ష  డి) అర్థ వ్యాకోచం

**జవాబులు**

1) బి 2) సి 3) ఎ 4) సి 5) బి 6) డి 7) సి 8) ఎ 9) బి 10) సి 11) బి